నేడు శ్రావణ మాస బోనాలు

చిక్కడపల్లి, ఆగస్టు10 : గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్‌లోని శ్రీ లక్ష్మీ ఉప్పలమ్మ దేవాలయంలో ఆదివారం శ్రావణ మాస బోనాలు నిర్వహిస్తామని దేవాలయం అధ్యక్షుడు సంజీవరెడ్డి, కోశాధికారి ఎం.ఎన్. పవన్‌కుమార్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, అనిల్‌కుమార్‌యాదవ్ హాజరవుతారని తెలిపారు.

శివశంకర్ జయంతి వేడుకలు

శివశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పాండురంగం, శ్రీనివాస్, క్రాంతికుమార్

కాచిగూడ, ఆగస్టు 10 : కేంద్ర మాజీ మంత్రి శివ శంకర్ 95వ జయంతి వేడుకలను లాలాపేట మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో నిర్వహించారు. జి.పాండురంగం, చిలుక శ్రీనివాస్, మీసాల శ్రీనివాస్, మున్నూరుకాపు యువక మండలి అధ్యక్షుడు రాకేశ్, ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్, చక్రవర్తి, ఉదయ్, అభిలాష్, ప్రమోద్, రాజు, ముత్యాలు, వెంకట్‌రావు, మోహన్‌రావు, కృష్ణాస్వామి, సంతోష్, పరమేశ్ పాల్గొని శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

కూచిపూడి కళాకేత్రం వార్షికోత్సవాలు

రవీంద్రభారతి, ఆగస్టు10 : కూచిపూడి కళా కేత్రం కూచిపూడి సాంస్కృతిక సంస్థ 2వ వార్షికోత్సవ వేడుకలు శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూచిపూడి నాట్యగురువు డా.పశుమర్తి శేషుబాబు, నాట్యగురువు హిందుమతి,కూచిపూడి కళాకేత్రం నిర్వాహకురాలు వసుధ విచ్చేసి వార్షికోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏబీసీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు లలితా రావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

చిక్కడపల్లి,ఆగస్టు10 : బీసీ జనసభ, హిందూ బీసీ మహాసభ, సోషల్ జస్టిస్ పార్టీ, ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ తదితర బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర కులజన గణన, స్థానక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం ఇదిరాపార్క్ ధర్నా చౌక్‌లో బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాంయాదవ్ అధ్యర్యంలో బీసీల సత్యగ్రహదీక్షను నిర్వహించారు. ఈ దీక్షకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ మద్దుతు తెలిపి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు అచ్చిన హామీలు అమలు చేయాలి. అత్యధికంగా ఉన్న బీసీలకు అన్నిట్లో అన్యాయం జరుగతుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ మాజీ విప్ వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ తదితరులు హాజరై మద్దతు తెలిపారు.

సుల్తాన్‌బజార్,ఆగస్టు 10: బీసీలకు జాతీయ ఓబీసీ రిజర్వేషన్స్ సాధించి పెట్టిన మహానీయుడు కేంద్ర మాజీ మంత్రి జస్టిస్ పుంజాల శివశంకర్ మనందరికీ ఆరాధ్యులని రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. ఈ మేరకు దివంగత జస్టిస్ పుంజాల శివశంకర్ జయంతి

శివశంకర్ అందరికీ ఆరాధ్యులు

ఉత్సవాలను నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని గాంధీ సెంటినరీ హాల్‌లో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ న్యాయ మూర్తులు జస్టిస్ వి. ఈశ్వరయ్య, భవానీ ప్రసాద్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి. ప్రకాశ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు విఠల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, కె. కేశవరావు తదితరులు పాల్గొని జస్టిస్ శివశంకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

చదువుకు పేదరికం అడ్డురాదు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన ఎమ్మెల్యే సూర్యనారాయణగుప్త, హాస్టల్ ప్రతినిధులు

కాచిగూడ,ఆగస్టు 10: చదువుకు పేదరికం అడ్డురాదని, కష్టపడితే ఫలితాలు వెతుకుంటూ వస్తాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణగుప్త అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే, వైశ్యహాస్టల్ వ్యవస్థాపక చైర్మన్ కొత్తూరు సీతయ్య గుప్త 113వ జయంతి వేడుకలు కాచిగూడ వైశ్యహాస్టల్‌ల్లో శనివారం నిర్వహించారు. వి ద్యార్థుల కోసం 11 నూతన డీలక్స్ రూమ్‌లను ప్రారంభించి 170 మంది పేద విద్యార్థులకు, స్కాలర్‌షిప్స్, స్టడీ మెటీరియల్ వైశ్య హాస్టల్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. చైర్మన్ జి.ధనుంజయ్, విశ్వనాథం నగేశ్, కూర రఘువీర్, ఉప్పల రాజేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

జ్యోతి వెలిగిస్తున్న చైర్మన్ నరేందర్‌రెడ్డి

అంబర్‌పేట, ఆగస్టు 10 : విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాటలు విని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు. విద్యానగర్‌లోని హోటల్ సురభి గ్రాండ్‌లో శనివారం ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల కల్చరల్ ఫెస్ట్-2024 జరిగింది. దీనికి చైర్మన్ నరేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఐఐటి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ స్వప్నతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

ముషీరాబాద్, ఆగస్టు 10: తెలుగు భాషా చైతన్య సమితి ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో కుసుమ ధర్మన్న కళాపీఠం రూ పొందించిన మహాకవి దాశరథి, సి.నారాయణరెడ్డి గార్ల పుస్తక విష్కరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉద్యోగ విరమణ చేసిన మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ పాలడుగు సరోజినిని ఈ సందర్భంగా సన్మానించి, పద్య కవి కర్నాటి రఘురాములుకు దాశరథి పురస్కారం, కవి గజవెల్లి సత్యనారాయణ స్వామికి సినారె పురస్కారాని ప్రదానం చేశారు. గంటా మనోహర్‌రెడ్డి, డాక్టర్ ఎస్. బాలాచారి, నక్క శ్రీనివాస్ యాదవ్, అర్థ చంద్రప్రకాశ్‌రెడ్డి, రామకృష్ణ, చంద్రమౌళి, వేమూరి అనంత రామకృష్ణశర్మ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

అబిడ్స్ / మెహిదీపట్నం, ఆగస్టు 10 : ఆసిఫ్‌నగర్ డివిజన్ దాయాబాగ్‌లోని శ్రీ హనుమాన్ బాలాజీ ఆలయం 16 వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను శనివారం ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగను న్న ఈ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేపడుతున్నామని ఆలయ ట్రస్టు అధ్యక్షుడు సత్యం చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.రమేశ్‌కుమార్, సహాయ కార్యదర్శి దాస శ్రీనివాస్, కోశాధికారి సామల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచుల పెండ్లిళ్లకు చేయూత

పుస్తె, మట్టెలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

ముషీరాబాద్, ఆగస్టు 10: పేదింట ఆడపడుచుల పెండ్లిళ్లకు చేయూత అందించి ఆదుకుంటామని అంతర్జాతీయ అర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. శనివారం ముషీరాబాద్ ఆర్య వైశ్య భవన్‌లో పేద కుటుంబాలకు చెందిన వధువులకు పుస్తె, మట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల స్వప్న, చంద్రశేఖర్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, ఐవీఎఫ్ జాతీయ నాయకుడు గంజి రాజమౌళిగుప్త, లక్ష్మి, రమ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో 300 మంది చిన్నారి కళాకారులతో నిర్వహించిన సంగీత నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కూచిపూడి నాట్యయాచార్య రామ్మోన్‌రావు విచ్చేసి నృత్యపదర్శను ప్రారంభించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లయన్ లలితారావు సభా అధ్యక్షత వహించారు. – రవీంద్రభారతి

వెలుగని స్ట్రీట్‌లైట్లు .. ఇబ్బందుల్లో ప్రజలు

కాచిగూడ, ఆగస్టు 10: నల్లకుంట డివిజన్ గోల్నాక కూరగాయల మార్కెట్ రోడ్డు చేపల మార్కెట్, కల్లు కంపౌండ్ ముందు 15 రోజులుగా స్ట్రీట్‌లైట్లు వెలగక పాదచారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్ట్రీట్‌లైట్లు వెలగడం లేదని నల్లకుంట కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేసినా సమస్యను పరిష్కరించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని స్ట్రీట్‌లైట్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా తులసి నియామకం

నియామక పత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్

కాచిగూడ,ఆగస్టు 10: పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీధర్ అన్నారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్.తులసిని నియమిస్తూ శనివారం అధ్యక్షుడు శ్రీధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్,ఉపాధ్యక్షుడు కాంచన కృష్ణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి దశరథలక్ష్మి, పార్వతికి నూతన అధికార ప్రతినిధి ఎన్.తులసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 10: ధనలక్ష్మి బ్రైట్ లెట్స్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆబిడ్స్ తిలక్‌రోడ్డులో గల తెలంగాణ సారస్వత పరిషత్తు హాల్‌లో సంఘసేవకురాలు సరసిజాదేవి అవార్డుల ప్రదానోత్సవం శనివారం సాయంత్రం జరిగింది. వివిధ రంగాలలో సేవలందిస్తున్న పలువురికీ అవార్డులను ప్రదానం చేసి వారు చేస్తున్న సేవలను టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ప్రశంసించారు. నిర్వహకురాలు ధనలక్ష్మి పలువురు దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రాందాస్ తేజావత్ నాయక్, ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్‌బాగ్‌లో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

అంతర్గత రోడ్లను అభివృద్ధి చేసి రాకపోకలలో ఇబ్బందులు లేకుండా చేయడానికి జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఇంజినీరింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. కార్వాన్ నియోజకవర్గంలోని నానల్‌నగర్ డివిజన్ ఖాదర్ బాగ్‌లో శనివారం వీడీసీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ పనులను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, ఎంఐఎం ఏరియా ప్రెసిడెంట్ మహ్మద్ షబ్బీర్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు.

– మెహిదీపట్నం, ఆగస్టు 10

జాబ్ మేళాలతో నిరుద్యోగులకు మేలు

జాబ్ మేళాలతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శనివారం నాంపల్లి నియోజకవర్గం ఎంఐఎం ఆధ్వర్యంలో నిరుద్యోగులకు జాబ్‌ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ ఫెయిర్‌ను ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, ఎంఐఎం నాయకులతో కలిసి ప్రారంభించారు. కంపెనీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉద్యోగాలుఇస్తే నిరుద్యోగులు ఆర్థికంగా బలపడగలరని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

– మెహిదీపట్నం, ఆగస్టు 10

కోతులు దాడి.. వాచ్‌మెన్‌కు గాయాలు

ముషీరాబాద్, ఆగస్టు 10: కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రి పాలయ్యాడు. పది కోతులు మీదడి కరిచాయి. విద్యానగర్ మసీదు లైన్ ఆర్‌బీఎస్ డెక్కన్ రెసిడెన్సీ వాచ్‌మెన్‌గా విధులు నిర్వర్తిన్న భూక్య రవికి అటుగా వెళ్తున్న కోతుల గుంపు తారస పడింది. దీంతో వాటినుంచి తప్పించుకునేందు లోనికి పరుగెత్తగా వెంట పడి కరిచాయి. ఇంతలో చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో వదిలేసి వెళ్లిపోయాయి. గాయపడిన రవిని చికిత్స మిత్తం ఉస్మానియా ఆసుపత్రి తరలించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,ఆగస్టు 10 : పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(40)శనివారం యాకత్‌పుర-ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు(1716) ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృత దేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై పసుపు రంగు టీషర్ట్, తెలుపు రంగు ప్యాంట్ ధరించి. ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9948695948లో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న సుప్రభాతం నాటకం

తెలంగాణ భాషా సాంస్కృతిక, తెలుగు వెలుగు సాంస్కృతి సంస్థ సౌజన్యంతో రవి అండ్ రవి అసోసియేషన్ ఆధ్వర్యం లో అసోసియేషన్ 15వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, నటుడు మాడ్గుల వెంకటకృష్ణమోహన్ రచించిన సుప్రభాతం పుస్తకావిష్కరణ, సుప్రభాతం సాంఘిక నాటిక 1232 ప్రదర్శన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సాహితివేత్త ఓలేటి పార్వతీశం విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐరే ని రమేశ్, కవి నాళేశ్వరం శంకరం, రామాయణం సత్యనారాయణ, గోవింద సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

– రవీంద్రభారతి, ఆగస్టు10

నటి లావణ్య త్రిపాఠి సందడి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి శనివారం సందడి చేసింది. వివేకానందనగర్ డివిజన్‌లోని జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన నారాయణీ సిల్క్ షోరూమ్‌ను నిర్వాహకులతో కలిసి లావణ్య త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. సంప్రదాయ వస్త్ర ధారణతో మన సంస్కృతి మరింత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

– మియాపూర్, ఆగస్టు 10

నానల్‌నగర్‌లో అభివృద్ధి పనులను చేపట్టాలి

అభివృద్ధి పనులను చేపట్టాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌ను కోరారు. శనివారం టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కార్పొరేటర్ ఎమ్మెల్యే కలిసి డివిజన్‌లోని సమస్యలపై చర్చించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఆయా పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.

– మెహిదీపట్నం, ఆగస్టు 10

ఆదివాసీలపై మారణహోమం హేయమైన చర్య

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

చిక్కడపల్లి,ఆగస్టు10 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆదివాసీలపై కొనసాగిస్తున్న మారణకాండ హేయమైన చర్య అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల అఖిల భారత సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రొపెసర్ హరగోపాల్ మాట్లాడుతూ పౌర హక్కులను కాలరాసే విధంగా నిర్బంధ చట్టాలను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఆదివాసీలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని వివరించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడాతూ ఆదివాసీల కోసం రాజ్యాంగంలో ఏర్పాటు చేసుకున్న అన్ని చట్టాలను ప్రభుత్వాలు అమలు చేయాలన్నారు. ప్రముఖ సైంటిస్టు బాబురావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థలను ప్రోత్సహించడానికే అడవుల్లో ఉన్న సంపదన అంతా కొల్ల గోడుతున్నారని ఆరోపించారు. అందుకే ఆదివాసీలపై హింస కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆదివాసీలపై కొనసాగిస్తున్న హింసను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రముఖ సామాజికవేత్త సోని, డాక్టర్ కిషోర్‌కుమార్, డాక్టర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

వాహనదారులు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. సుధాకర్‌రావు అన్నారు. శనివారం లంగర్‌హౌస్, టిప్పుఖాన్ పూల్ బ్రిడ్జి, టోలిచౌకి ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ సీహెచ్. సుధాకర్‌రావు మాట్లాడుతూ రాంగ్‌రూట్‌లో వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

– మెహిదీపట్నం, ఆగస్టు 10

హైదరాబాద్ మేయర్‌పై కామెంట్స్ కేసులో.. చామకూరి లక్ష్మణ్‌కు బెయిల్

నాంపల్లి కోర్టులు, అగస్టు 10 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసభ్యకరమైన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు మేయర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చామకూరి లక్ష్మణ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తమ పరువుకు భంగం కలిగించే విధంగా వీడియోలను పోస్టు చేశాడని పేర్కొన్నారు. సైబర్ క్రైం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన తర్వాత 12వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చారు. రిమాండ్ కేసు డైరీలో పేర్కొన్న విధంగా నిందితుడిపై విధించిన సెక్షలన్నీ మూడు సంవత్సరాల లోపు శిక్షలున్నవేనని, 35 (3) బీఎన్ఎస్ఎస్ ప్రకారం నోటీసులు జారీ చేయకుండా అరెస్టు చేయరాదని అర్నెష్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ తీర్పును పోలీసులు అనుసరించలేదని న్యాయవాదులు లక్ష్మణ్, లలితా రెడ్డి కోర్టుకు వాదనలు వినిపించారు. నిందితుడి తరపు న్యాయవాదులు చేసిన వాదనల్ని ఏకీభవించిన కోర్టు పదివేల చొప్పున ఇద్దరి జమానత్‌లను కోర్టుకు సమర్పించాలని ఆదేశిస్తూ మెజిస్ట్రేట్ ఈశ్వరయ్య నిందితుడిని విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు నిందితుడిని అరెస్టు చేయడం కోర్టు తప్పు పట్టింది. కోర్టు తీర్పుతో న్యాయం గెలిచిందని న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

ఎస్సీ హోదా కల్పించాలి

చిక్కడపల్లి,ఆగస్టు10 : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దళిత క్రైస్తవ నాయకులు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో దళితులను క్రైస్తవుల హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ E S N ప్రసాద్, తండ్రి: E C గుప్తా, వయస్సు: సుమారు 61 సం.లు, వృత్తి: వ్యాపారం, నివాసం: 4-1-306/4, స్ట్రీట్ నెం. 2, ట్రూప్ బజార్, అబిడ్స్, నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 001 వారు ట్రూప్ బజార్, హైదరాబాద్ వద్దగల 174 చ.గజాలు, 145.48 చ.మీటర్ల విస్తీర్ణం, నెం. 4-1-308 కలిగిన ఇల్లు (సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం. 4-1-307, దక్షిణం: ఇం.నెం. 4-1-309, తూర్పు: లేన్, పడమర: పొరుగువారి ఇల్లు)ని మధుసూధన్ బంగాడ్ న్యాయవారసులు కౌసల్యాదేవి బంగాడ్, లక్ష్మీనారాయణ బంగాడ్, రామానుజదాస్ బంగాడ్, దామోదర్ బంగాడ్ మరియు శకుంతల అట్టల్ వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

అందువల్ల పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్, పై ఉద్దేశిత అమ్మకం లావాదేవీకి సంబంధించి వివాదం ఉన్నవారు ఏదేని క్లెయిమ్, అభ్యంతరాలు, ప్రయోజనం లేదా హక్కులు ఉన్నట్లయితే సదరు ప్రచురణ తేదీనుండి 7 రోజులలోగా దిగువ సంతకందారును డాక్యుమెంటరీ రుజువుతోసహా వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను, ఎవరికైనా దొరికినచో నాకు తిరిగి అప్పగించగలరు.

సం/- కె.రజని, అడ్వకేట్
ఇం.నెం. 16-113, ఫ్లాట్ నెం. 101, సాయి విహార్ రెసిడెన్సీ, న్యూ మిర్జాల్‌గూడ, మల్కాజ్‌గిరి-500 047,
సెల్ నెం. 9393099916 / 9700022422.